గల్ఫ్ ఏజెంట్ అరెస్ట్

కోనరావుపేట, జనవరి 10: గల్ఫ్ పంపిస్తానని మోసం చేసిన ఏజెంట్‌ను ఎస్ఐ ఆంజనేయులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌లో వివరాలను వెల్లడించారు. నిమ్మపల్లికి చెందిన విక్కుర్తి రాజు, దొంతరవేణి మహేశ్ దుబాయ్ వెళ్లాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో కథలాపూర్ మండలం కలికోట గ్రామానికి చెందిన ధరావత్ విఠల్ అనే గల్ఫ్ ఏజెంట్ వారిని పరిచయం చేసుకొని, ఒక్కొక్కరి వద్ద లక్ష రూపాయల చొప్పున వసూలు చేశాడు. దుబాయ్ వెళ్లేందుకు వీసా ఇస్తానని నకిలీది ఇచ్చి మోసం చేశాడు. ఈ క్రమంలో బాధితుల ఫిర్యాదు మేరకు ఏజెంట్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ వెల్లడించారు.

శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

- కలెక్టర్ అనురాగ్ జయంతి
- వివిధ శాఖల అధికారులతో సమీక్ష

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనురాగ్ జయంతి

కలెక్టరేట్, జనవరి 10 : జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పెండింగ్ భూసేకరణ, నిర్మాణ పనుల పురోగతి, ప్యాకేజీ-9,12 పెండింగ్ పనులపై రెవెన్యూ, అటవీ, ఇంజినీరింగ్ అధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు స్టేజ్-2 ఫేజ్ -1 పెండింగ్ భూసేకరణ, నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. ప్యాకేజీ-9, 11 పెండింగ్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ ప్రాజెక్టుల పూర్తికి ఇంకా నిధులు కావాల్సి వస్తే సంబంధిత సమగ్ర ప్రతిపాదనలు ప్రభుత్వానికి నివేదించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పెండింగ్ సమస్యలకు పరిష్కారం చూపాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, జిల్లా అటవీ అధికారి బాలమణి, ఆర్డీవో మధుసూదన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బొడ్డుల గంగయ్య, ఎస్‌వైపీ ఈఈ సంతు ప్రకాశ్, కలెక్టరేట్ పర్యవేక్షకుడు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన సింగిల్ విండో చైర్మన్లు

కేటీఆర్‌తో సింగిల్ విండోచైర్మన్లు బండి దేవదాస్‌గౌడ్, జీల కిషన్, వెంకటరమణారావు

సిరిసిల్లరూరల్, జనవరి 10: సిరిసిల్ల, పెద్దూరు సింగిల్ విండో చైర్మన్లు బండి దేవదాస్‌గౌడ్, జీల కిషన్ యాదవ్ ఎమ్మెల్యే కేటీఆర్‌ను కలిశారు. తెలంగాణ భవన్‌లో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. వీరితో పాటు ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఎరవెల్లి వెంకటరమణరావు కేటీఆర్‌ను కలిశారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలని సూచించారు. వీరి వెంట సిరిసిల్లలోని 8వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షుడు మేడుదుల దేవయ్య ఉన్నారు.

అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌తో లోఓల్టేజీకి చెక్


గోరంటాలలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి

గంభీరావుపేట, జనవరి 10: అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు ద్వారా లోఓల్టేజీ సమస్యకు చెక్ పెట్టవచ్చని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. మండలంలోని గోరంటాలలో పంట పొలాల వద్ద రూ.4లక్షలతో ఏర్పాటు చేసిన అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను బుధవారం ప్రజాప్రతినిధులతో కలిసి కొండూరి ప్రారంభించి, మాట్లాడారు. సమస్యలేకుండా సెస్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందిస్తుందన్నారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, ఎంపీటీసీ అంజిరెడ్డి, ఉపసర్పంచ్ తిరుపతిరెడ్డి, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, బాల్‌రెడ్డి, సురేందర్, రైతులు సెస్ సిబ్బంది పాల్గొన్నారు.

19న జిల్లాస్థాయి చిత్రలేఖనం పోటీలు

తెలంగాణ చౌక్, జనవరి 10: జిల్లా పోలీస్‌శాఖ ఆయా పాఠశాలల్లో ఈనెల 19న మాదకద్రవ్యాల నిర్మూలన, అవగాహనపై జిల్లాస్థాయి చిత్రలేఖనం పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాలల్లో యాంటీ డ్రగ్స్ క్లబ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంతో పాటుగా చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తామన్నారు.

సమస్యల పరిష్కారానికే 'ఠాణా దివస్'

- ఎస్పీ అఖిల్ మహాజన్
- 36 ఫిర్యాదుల స్వీకరణ

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్

చందుర్తి, జనవరి 10: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'ఠాణా దివస్' పనిచేస్తుందని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో నెలకొన్న శాంతి భద్రతలు, ప్రజల సమస్యలపై ప్రతీ నెల ఒక్కో పోలీస్‌స్టేషన్‌లో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. బుధవారం చందుర్తి పోలీస్‌స్టేషన్‌లో 'ఠాణా దివస్' నిర్వహించగా ప్రజల నుంచి ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించారు. సమస్యలను పరిష్కరించాలని సీఐని ఆదేశించారు. కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ రాహుల్‌రెడ్డి, డీఎస్పీ నాగేంద్రాచారి, సీఐ కిరణ్‌కుమార్, ఎస్ఐ అశోక్ పాల్గొన్నారు.

ఈజీఎస్ పనుల్లో పురోగతి

- చిన్నచిన్న పొరపాట్లపై జరిమానా
- ప్రజావేదికలో నివేదికను చదివి వినిపించిన ఆడిట్ బృందం

వేములవాడ రూరల్, జనవరి 10: మండలంలో జరిగిన ఈజీఎస్ పనులపై బుధవారం ప్రజావేదిక నిర్వహించారు. దీంతో ఆడిట్ బృందం పలు గ్రామాల నివేదికను చదివి వినిపించారు. పలు అంశాలపై చర్చించారు. ఈజీఎస్ పనులు గతంలో కంటే పురోగతిని సాధించాయన్నారు. పనుల్లో జరిగిన చిన్న చిన్న పొరపాట్లపై అధికారులకు జరిమానా విధించారు. బుధవారం వేములవాడ మండల పరిషత్ ఆవరణలో ఎంపీపీ బూర వజ్రమ్మ అధ్యక్షతన ఈజీఎస్ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో వందశాతం మొక్కలు నాటగా, కొన్ని గ్రామాల్లో మొక్కలు ఎండిపోయాయి. దీంతో వాటి స్థానంలో కొత్తగా నాటాలని అధికారులకు సూచించారు. రికార్డుల్లో తప్పులు ఉండడంతో పాటు మస్టర్‌లో కొట్టివేతలు ఉండగా ఆరెపల్లి, చీర్లవంచ పంచాయతీ కార్యదర్శులకు జరిమానా విధించారు. హాజరు పట్టికను దిద్దడంపై అడిట్ బృందం అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ఎంపీ బుక్, రోజుగారీ దివాస్ కార్యక్రమాలను సరిగా నిర్వహించని కార్యదర్శులకు రూ.తొమ్మిదివేల జరిమానా విధించారు. పనులు పూర్తి స్థాయిలో చేపట్టాలని, పంచాయతీ కార్యదర్శులు, పీల్డ్ అసిస్టెంట్లు సరిగా పనిచేయాలని అడిషనల్ పీడీ మదన్ మోహన్, ఎంపీపీ బూర వజ్రమ్మ అధికారులకు సూచించారు. అనంతరం వందశాతం పూర్తి చేసిన గ్రామ పంచాయతీ కార్యదర్శులను అధికారులు అభినందించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆర్‌సీ రావు, సెస్ డైరెక్టర్ రేగులపాటి హరిచరణ్‌రావు, ఏపీడీ నర్సింలు, విజిలెన్స్ వింగ్ రామారావు, అంబుడ్స్‌మెన్ రాకేశ్, క్యూసీ సుదర్శన్, సర్పంచులు, ఎంపీటీసీలు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు

చందుర్తి, జనవరి 10: కిష్టంపేట,కట్ట లింగంపేట గ్రామాల్లో వివిధ కారణాలతో ఇటీవల మరణించిన బాధిత కుటుంబాలను బుధవారం బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. కిష్టంపేట బీఆర్ఎస్ నాయకుడు సత్తయ్య తల్లి మల్లవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అలాగే కట్ట లింగంపేటకు బీఆర్ఎస్ వార్డుసభ్యుడు కుంటయ్య తల్లి మృతి చెందగా పరామర్శించారు. ఇక్కడ కేడీసీసీబీ డైరెక్టర్ కిశన్‌రావు, మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ అశోక్, ఎంపీటీసీ రమేశ్‌రావు ఉన్నారు.

పోతిరెడ్డిపల్లిలో గ్రామస్తుడి వివరాలు తెలుసుకుంటున్న పోలీసులు

పొద్దున్నే పోలీసులు

- పోతిరెడ్డిపల్లిలో కమ్యూనిటీ కాంటాక్ట్
- ఇంటింటా తనిఖీలు
- రక్షణగా ఉన్నామనే సంకేతానికి తనిఖీలు
- డీఎస్పీ ఉదయ్‌రెడ్డి

ఎల్లారెడ్డిపేట, జనవరి 10: పోతిరెడ్డిపల్లి గ్రామానికి బుధవారం పొద్దున్నే (5.30గంటలకు) పోలీసులు చేరుకున్నారు. కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా డీఎస్పీ, ఇద్దరు సీఐలు, ఏడుగురు ఎస్ఐలు, 20మంది స్పెషల్‌ఫోర్స్ సిబ్బంది, 50మంది సివిల్ పోలీసులు ఇంటింటా తనిఖీలు చేశారు. గ్రామంలో అపరిచిత వ్యక్తులు, ఇతర గ్రామాలకు చెందిన వారి వివరాలపై ఆరాతీశారు. 7.30గంటల వరకు ప్రతి ఇంటినీ పరిశీలించి, వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాల వివరాలు సేకరించారు. అనంతరం గ్రామ కూడలి డీఎస్పీ ఉదయ్‌రెడ్డి ప్రజలతో మాట్లాడారు. శాంతిభద్రత పరిరక్షణే లక్ష్యంగా ఎస్పీ అఖిల్‌మహాజన్ ఆదేశానుసారం కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహించామని తెలిపారు. అనుమతి, నంబర్‌ప్లేట్ లేని 47బైక్‌లు, కారు, ఆటోను సీజ్ చేసినట్లు వివరించారు. ఇక్కడ సీఐలు శశిధర్‌రెడ్డి, సదన్‌కుమార్, ఎస్ఐలు రమాకాంత్, వెంకటేశ్వర్లు, మహేశ్, నవత, మల్లేశం, శేఖర్‌రెడ్డి, ప్రేమనందం, మల్లేశ్, డిస్ట్రిక్ట్‌గార్డ్ సిబ్బంది ఉన్నారు.

పోతిరెడ్డిపల్లిలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ

పంచాయతీ భవనం ప్రారంభం

సిరిసిల్ల రూరల్, జనవరి, 10 : తంగళ్లపల్లి గ్రామంలోని నూతన పంచాయతీ భవనాన్ని బుధవారం ఎంపీపీ పడిగెల మానస ప్రారంభించారు. ఇక్కడ సర్పంచ్ అంకారపు అనిత, ఉప సర్పంచ్ తిరుపతి, అంకారపు రవీందర్‌రావు, పుర్మాణి రాంలింగారెడ్డి, వైద్య శివప్రసాద్, జలగం ప్రవీణ్, క్యారం జగత్, లక్ష్మారెడ్డి, పరశురాములు, బాలకృష్ణ, మోర రాజు, సామల రమేశ్, శేఖర్ సత్యనారాయణ, అనిల్, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

ముగ్గుల పోటీలు

ఇల్లంతకుంట, జనవరి, 10 : సంక్రాంతి పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థినులకు బుధవారం ముగ్గుల పోటీలను నిర్వహించామని స్పెషల్ అధికారి శిరీష చెప్పారు. విజేతలకు బహుమతులను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు ఉన్నారు.

అర్చకుల సమావేశం

ముస్తాబాద్, జనవరి 10: ధూప దీప నైవేద్యాల అర్చకుల సమావేశం మండల కేంద్రంలో బుధవారం నిర్వహించారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంపై సమావేశంలో చర్చించినట్లు ఆలయాల పూజారులు తెలిపారు. అనంతరం మండల ధూప దీప నైవేద్యాల అర్చకుల సంఘం మండలాధ్యక్షుడిగా మధురాజేశ్వర శర్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

ఎరువుల రికార్డులను నమోదు చేయాలి

కోనరావుపేట, జనవరి 10: రైతులకు అందించే రసాయనిక ఎరువుల రికార్డులను తప్పకుండా నమోదు చేయాలని ఏవో వెంకట్రావమ్మ సూచించారు. మండల కేంద్రంలో ఫర్టిలైజర్ మండుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, రోజువారిగా ఎరువుల ధరల పట్టికను పరిశీలించారు. ఇక్కడ ఏఈవోలు ఉన్నారు.

సంతానం కలుగడం లేదని ఆత్మహత్య

ముస్తాబాద్, జనవరి 10: మండల కేంద్రానికి చెందిన గొట్టె ఇంద్రయ్య(45) సంతానం కలుగడంలేదని జీవితంపై విరక్తితో బుధవారం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ శేఖర్‌రెడ్డి తెలిపారు. ఇంద్రయ్య భార్య ఇంద్ర, తల్లి కమలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు

చందుర్తి, జనవరి 10: కిష్టంపేట,కట్ట లింగంపేట గ్రామాల్లో వివిధ కారణాలతో ఇటీవల మరణించిన బాధిత కుటుంబాలను బుధవారం బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించారు. కిష్టంపేట బీఆర్ఎస్ నాయకుడు సత్తయ్య తల్లి మల్లవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అలాగే కట్ట లింగంపేటకు బీఆర్ఎస్ వార్డుసభ్యుడు కుంటయ్య తల్లి మృతి చెందగా పరామర్శించారు. ఇక్కడ కేడీసీసీబీ డైరెక్టర్ కిశన్‌రావు, మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ అశోక్, ఎంపీటీసీ రమేశ్‌రావు ఉన్నారు.

ఉత్తమ కథగా 'సహాయం చేసే రైతు'


ఆవునూర్ పాఠశాల విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ముస్తాబాద్, జనవరి 10: ఆవునూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని బుష్రా రాసిన కథ (సహాయం చేసే రైతు) మాచిరాజు బాల సాహిత్య పీఠం హైదరాబాద్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల విద్యార్థులకు నిర్వహించిన కథల పోటీలో ఉత్తమ కథగా ఎంపికైంది. దీంతో పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో బుష్రాను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మద్దికుంట లక్ష్మణ్, ఉపాధ్యాయులు, సహచర విద్యార్థులు అభినందించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నర్సయ్య, సర్పంచ్ కల్యాణి, ఎంపీటీసీ లలిత, ఎస్ఎంసీ చైర్మన్ వెంకటేశం గౌడ్ పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి

రామలక్ష్మణులపల్లెలో వీధి దీపాలను ప్రారంభిస్తున్న నాయకులు

ముస్తాబాద్,జనవరి10: కేసీఆర్ ప్రభుత్వంలో అమలు చేసిన పథకాలతోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని జడ్పీటీసీ గుండం నర్సయ్య, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి తెలిపారు. మండలంలోని రామలక్ష్మణులపల్లెలో పంచాయతీ నిధులు రూ.50 వేలతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, రూ.1.60 లక్షలతో ఏర్పాటు చేసిన వీధి దీపాలను సర్పంచ్ రవీందర్‌రెడ్డి, డీఎస్పీ ఉదయ్‌రెడ్డితో కలిసి వారు ప్రారంభించారు. గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రతతోపాటు మౌలిక వసతులు నెలకొన్నాయన్నారు. కార్యక్రమంలో ఆవునూరు సర్పంచ్ కల్యాణి, ఎంపీటీసీ సౌల్ల లలిత, ఉపసర్పంచ్ రాజు, బీఆర్ఎస్ నాయకులు బద్ది బాను, కాంత్రి గ్రామాధ్యక్షుడు నాగరాజు, వార్డుసభ్యులు, ఎస్ఐ శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

దరఖాస్తు వివరాలన్నీ ఆన్‌లైన్‌లో పొందుపరచాలి

వేములవాడ, జనవరి 10: ప్రజా పాలనలో ప్రజలు దరఖాస్తు చేసుకున్న వివరాలన్నింటినీ పొరపాట్లు లేకుండా ఆన్‌లైన్‌లో పొందుపరచాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమి ఆదేశించారు. వేములవాడ పురపాలక సంఘం కార్యాలయంలో కొనసాగుతున్న ఆన్‌లైన్ ప్రక్రియను బుధవారం పరిశీలించారు. దరఖాస్తులో ఉన్న వివరాలన్నింటినీ ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని చెప్పారు. పూర్తి వివరాలు కూడా పొందుపరచాలని ఆమె సూచించారు. ఇచ్చిన టార్గెట్‌కు అనుగుణంగా పనిచేస్తున్న సిబ్బందిని ఆమె ప్రశంసించారు. ఇక్కడ వెంట కమిషనర్ అన్వేశ్ ఉన్నారు.

- కనుల పండువగా గోదాదేవి కల్యాణం

గోదాదేవి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు, హాజరైన భక్తులు

కోనరావుపేట మండలంలోని నిజామాబాద్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం గోదారంగనాథుల కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. అర్చకులు వేదమంత్రోచ్చారణలు, భాజాభజంత్రీల మధ్య కల్యాణ తంతు పూర్తి చేశారు. భక్తులు పెద్దఎత్తున హాజరై కల్యాణ ఘట్టాన్ని తిలకించారు. కట్నకానుకలు, ఒడి బియ్యాన్ని అమ్మవారికి సమర్పించారు. అనంతరం అన్నదానం చేశారు.

-కోనరావుపేట, జనవరి 10

గురుకుల మహిళా డిగ్రీ కళాశాలకు ఐఎస్‌వో పత్రం

గురుకుల మహిళా డిగ్రీ కళాశాలకు అందిన ఐఎస్‌వో పత్రంతో ప్రిన్సిపాల్ పద్మజ, అధ్యాపకులు

వేములవాడ, జనవరి 10: వేములవాడ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఐఎస్‌వో సర్టిఫికెట్ పొందినట్లు ప్రిన్సిపాల్ పద్మజ బుధవారం తెలిపారు. ఎడ్యుకేషనల్ క్వాలిటీ మేనేజ్‌మెంట్, ఎనర్జీ మేనేజ్‌మెంట్, ఎన్విరాన్మెంటల్ మేనేజ్‌మెంట్ సిస్టం అంశాలతో కళాశాల ఐఎస్‌వో సర్టిఫికెట్‌ను పొందామని తెలిపారు. ఈ సర్టిఫికేషన్ పొందుడంలో సహాయ సహకారాలు అందించిన గురుకుల కార్యదర్శి నవీన్ నికోలస్, జాయింట్ సెక్రెటరీ నిరూప, ఓఎస్డీ భానుప్రసాద్‌కు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్యామల తదితరులు ఉన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ కొత్తకొండ శంకరయ్య, S/o. భూమయ్య, R/o. రామన్నపేట గ్రామం, బోయినపల్లి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీ స్థలం దీని యొక్క విస్తీర్ణం: 181.50 చ.గజాలు దీని యొక్క సర్వేనెంబర్. 469/B/3/2, రామన్నపేట గ్రామం, బోయినపల్లి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.
తేది: 10-01-2024 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి., సిద్ధార్థనగర్, సిరిసిల్ల. జి॥ రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ పండుగ లావణ్య, W/o. మహిపాల్, R/o. శాభాష్‌పల్లి, R&R కాలనీ, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీ స్థలం దీనియొక్క ప్లాటు నెంబరు 174, దీని యొక్క విస్తీర్ణం: 242 చ.గజాలు దీని యొక్క సర్వేనెంబర్. 451, శాభాష్‌పల్లి, R&R కాలనీ, నాంపల్లి రెవెన్యూ గ్రామం, వేములవాడ మండలం రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.
తేది: 10-01-2024 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి., సిద్ధార్థనగర్, సిరిసిల్ల. జి॥ రాజన్న సిరిసిల్ల.

నమస్తే తెలంగాణ CLASSIFIED

NAME CHANGE

పోలు శారద వాణి D/o. పోలు శంకరయ్య (పెళ్లికి ముందు) అను నా పేరును పెళ్లి తరువాత స్వర్గం వాణి W/o. స్వర్గం నరేష్ గ్రా & మం॥ హుజురాబాద్, జి॥ కరీంనగర్, T.S గా మార్చబడినది.

CHANGE OF NAME

★I, GOGURI MADHUSUDAN, R/o. 8-5, Sriramulapally, Kodimial, Jagityal, TS. I have Changed My Name as GOGURI MADHUSUDHAN REDDY, S/o. Goguri Raji Reddy.
NT-319326

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194